పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఆరుట్లలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

మంచాల, నవంబర్ 2 : అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు ఉండేలా చూస్తున్నామని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. గురువారం మంచాల మండలం ఆరుట్ల, మంచాల, రంగాపూర్ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వసతులు కల్పించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలంలోని 45 పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులను కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ఆరోపణలు చేస్తే ఉరికించి కొడతా

- యాచారం జడ్పీటీసీ జంగమ్మ

విలేకరులతో మాట్లాడుతున్న యాచారం జడ్పీటీసీ జంగమ్మ

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 2 : తాను కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఆ పార్టీ నాయకులు ప్రచారం చేయడం సిగ్గుచేటని యాచారం జడ్పీటీసీ జంగమ్మ అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. తనపై ఆరోపణలు మరోసారి చేస్తే సాగర్‌రహదారి వెంట కాంగ్రెస్ నాయకులను ఉరికించి కొడతానని హెచ్చరించారు. మూడు సార్లు గెలిచిన ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి ముందు ఒక్కసారి కూడా గెలువని మల్‌రెడ్డి రంగారెడ్డి బతుకెందో తెలుసుకోవాలన్నారు. ఈ సారి కూడా ఓడిపోయి మల్‌రెడ్డి రంగారెడ్డి రాజకీయ సన్యాసం పుచ్చుకుని ఇంట్లోనే ఉండాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ యాచారం మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మూగ యువతి వివాహానికి చేయూత

సారె సామన్లు అందజేసిన సురక్ష సేవా సంఘం ప్రతినిధులు

అబ్దుల్లాపూర్‌మెట్, నవంబర్ 2 : అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీకి చెందిన వెన్నెల పుట్టు మూగ. ఆమె తన తండ్రి చిన్నప్పుడే మరణించాడు. తల్లి లక్ష్మి కూలిపని చేసి పిల్లలను పెంచింది. బధిరురాలైన విషయంలో నిత్యం బాధపడుతూ ఉండేది. ఎట్టకేలకు వెన్నెలకు పోచంపల్లికి చెందిన చంద్రమౌళితో వివాహం కుదిరింది. వివాహం చేసే స్థోమతలేక తెలిసిన వారి ద్వారా సురక్ష సంఘానికి చేరవేసింది. వెంటనే స్పందించిన సురక్ష సేవా సంఘం సభ్యుల నుంచి విరాళాలు సేకరించి వివాహానికి అవసరమైన ఏర్పాట్లు చేసి కొత్త జంటకు కావాల్సిన సారె సామన్లు అందజేశారు. కార్యక్రమంలో సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిక్కెర గోపీశంకర్‌యాదవ్, కార్యదర్శి కస్తూరి రమేశ్, సభ్యులు అచ్చిని మహేశ్, యాదగిరి, యాకూబ్, నవాజ్‌పాషా పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం రూరల్ : ఉప్పరిగూడలో ఇంటింటి ప్రచారంలో భాగంగా పథకాలపై అవగాహన కల్పిస్తున్న సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి

మంచాల : తాళ్లపల్లి గూడలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రచారంలో బీఆర్ఎస్ జోరు

- కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థన
- పెద్ద ఎత్తున గ్రామాల్లో ప్రచారం

బీఆర్ఎస్ తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య,రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి తదితరులు

తుర్కయాంజాల్, నవంబర్ 2 : ఇబ్రహీంపట్నం గడ్డ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అడ్డ అని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి అన్నారు. రాగన్నగూడలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మున్సిపాలిటీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు బొక్క రవీందర్‌రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కందాడి ముత్యంరెడ్డి, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు అశ్విని, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు ప్రయోజనం

తుర్కయాంజాల్ : సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరిందని రంగారెడ్డి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు.గురువారం మున్సిపాలిటీ పరిధి 10వ వార్డు పరిధిలోని ఎస్సీ కాలనీలో వార్డు ఇన్‌చార్జి చెవుల దశరథతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలలో ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని వాటిని కూడా అమలు చేసిన చరిత్ర సీఎం కేసీఆర్‌దేనన్నారు. కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. అదేవిధంగా కమ్మగూడ 22వ వార్డు వేంకటేశ్వర నగర్‌కాలనీ, సాయిప్రియ కాలనీలో వార్డు ఇన్‌చార్జి గుండ్ల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధి కొహెడ బీఆర్ఎస్ పార్టీ 5వ వార్డు అధ్యక్షుడు గంగని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సానెం శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో కొహెడలోని వేణుగోపాల స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ మేతరి అంజయ్య, కుర్మ సంఘం అధ్యక్షుడు వస్పరి బాబయ్య, బీఆర్ఎస్ నాయకులు అర్ల కృష్ణ, దాస్‌గౌడ్, బాలనర్సింహ, యాదిరెడ్డి, కొత్తకుర్మ శ్రీశైలం, మైలారం బాబు, విజయానంద్‌రెడ్డి, ధన్‌రాజ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే సత్తా ప్రతిపక్షాలకు లేదు

ఇబ్రహీంపట్నంరూరల్ : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే సత్తా ఏపార్టీకి లేదని ఎంపీపీ కృపేశ్ అన్నారు. మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో గురువారం బీఆర్ఎస్ కార్యాలయాన్ని పార్టీ మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందటంతో ప్రజలు బీఆర్ఎస్‌ను ఆశీర్వదిస్తున్నారని అన్నారు. అధిక మెజార్టీతో గెలిపించటం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బల్వంత్‌రెడ్డి, ఎంపీటీసీలు అచ్చన శ్రీశైలం, జ్యోతి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, నాయకులు బాలు, సుధాకర్‌గౌడ్, అశోక్‌గౌడ్, ఈశ్వర్, లక్ష్మణ్, నర్సింహ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం రూరల్ :రాయపోల్‌లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కృపేశ్

గ్రామాల్లో జోరుగా ఇంటింటి ప్రచారం

ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం జోరుగా జరుగుతున్నది. రాయపోల్, దండుమైలారం, మకునూరు, కప్పాడు, ఎలిమినేడు, ఉప్పరిగూడ, తుర్కగూడ, పోచారంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉప్పరిగూడ గ్రామంలో సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రచారం నిర్వహించగా, రాయపోల్ గ్రామంలో ఎంపీపీ కృపేశ్ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహించారు.

మంచాల : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి మద్దతుగా తాళ్లపల్లి గూడ, చిత్తాపూర్, తిప్పాయిగూడ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే గెలుపునకు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుకన్య, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు గౌడ్, నాయకులు యాదయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేట : మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. 9వ వార్డు పెద్దఅంబర్‌పేటలోని పలు కాలనీల్లో బీఆర్ఎస్ మున్సిపల్ మాజీ అధ్యక్షుడు కంచర్ల సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. పార్టీ మ్యానిఫెస్టోను ఇంటింటికీ వివరిస్తూ ముందుకు సాగారు. ఐదో వార్డులో చెరుకూరి జగన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. 16వ వార్డులో బీఆర్ఎస్ నేత విజయ్‌భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు సత్తార్, ఇబ్రహీం, గోపాల్‌గౌడ్, సూరయ్య, భూషణం పాల్గొన్నారు.

ఆదిబట్ల : మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదిబట్ల మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొప్పు జంగయ్య అన్నారు. మంగల్‌పల్లి, ఆదిబట్ల, కొంగరకలాన్, బొంగులూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు కొప్పు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



పెద్దఅంబర్‌పేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేత సత్యనారాయణరెడ్డి తదితరులు

కమ్మగూడలో ప్రచారం చేస్తున్న రాజిరెడ్డి తదితరులు